## ఉద్యాన ఉత్సవ్‌కు తరలివెళ్లిన ములుగు రైతులు



ములుగు నుండి తరలివెళ్తున్న రైతులు

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త:**
సికింద్రాబాద్‌లోని బొల్లారంలోగల రాష్ట్రపతి నిలయంలో బుధవారం జరిగిన ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ములుగు డివిజన్ నుండి 60మంది ఉద్యాన రైతులు, ఇతర రైతులు తరలివెళ్ళినట్లు ఆత్మ బిటిఎం దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పూల, ఉద్యాన పంటల ఎగ్జిబిషన్‌ను తిలకించి ఉద్యాన పంటలలో వచ్చిన అధునాతన పద్ధతులు తెలుసుకోవచ్చు అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలంటే ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు.

## సర్పంచిని సన్మానించిన జడ్పిహెచ్‌ఎస్


సర్పంచిని సన్మానిస్తున్న జడ్పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**
విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మండల పరిధిలోని ధనసిరి సర్పంచి లక్ష్మి అన్నారు. బుధవారం సర్పంచి లక్షి, ఉపసర్పంచి మోహన్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, మాజీసర్పంచి రాజు, గ్రామస్థులు ప్రతాప్‌కులకర్ణి, మాణిక్, అశోక్, చంద్రమౌళి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సింగన్నగూడలో సిసి రోడ్డు పనులు ప్రారంభం


సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి నాగరాణి

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సింగన్నగూడ గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచి కంచనపల్లి నాగరాణి స్వామిగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి రెడ్డి చరణ్‌రాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్‌రెడ్డి, వార్డుసభ్యులు అనంగళ్ల మహేశ్వరి శ్రీకాంత్, ఎలిగేటి స్రవంతి నాగరాజు, తాళ్ల నరేష్, బయ్యారం రాజుగౌడ్, భక్తుల రాణి పోచయ్య, బొర్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం విద్యాసంవత్సరానికి సంబంధించిన విద్యాలయ క్యాలెండర్‌ను ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జె.చీనానాయక్, యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె.వీరాంజనేయులు, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ డి.లక్ష్మినారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ సురేష్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్.శ్రీనివాసన్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం.రాజశేఖర్, టెక్నికల్ సెక్రటరీ డాక్టర్ పిడిగం సైదయ్య, టెక్నికల్ ఆఫీసర్ అశ్విన్, జాయింట్ రిజిస్ట్రార్ వీరన్న, అసిస్టెంట్ కంట్రోలర్ చెంచురామయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు రాజేశ్వరి, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మంచి క్రమశిక్షణ


క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 7, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని తహసీల్ మైదానంలో మోడీ కప్పు రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు విజయపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతమాత చిత్రపటానికి పూజలుచేసి టోర్నమెంట్‌ను ఘనంగా ఆరంభించారు. పోటీలో పాల్గొననున్న అన్నిజట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు విలాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

**నర్సాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఎన్జీవో ఆర్గనైజర్ ఆధ్వర్యంలో సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో రెడ్డిపల్లిగ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మాఅశోక్‌గౌడ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ వైద్యశిబిరానికి ప్రజలందరూ హాజరై తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు శ్రీరాములు, నరేష్, నక్క ప్రభాకర్, నవీన్‌కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు వేడెక్కుతున్న రాజకీయం

**-నర్సాపూర్‌లో మూడు ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ**
**-మున్సిపల్ ఎన్నికల పోరుకు రంగం సిద్ధంచేసుకుంటున్న నాయకులు**

**నర్సాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నర్సాపూర్‌లో మున్సిపల్ ఎన్నికలకు రాజకీయపార్టీల నాయకులు బరిలో పోరు చేయడానికి సిద్ధం అవుతున్నారు. ముఖ్యంగా నర్సాపూర్‌లో కాంగ్రెస్, బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీల నాయకులు తమతమ సమీకరణలు చేసుకుంటున్నారు. గ్రామపంచాయతీల ఎన్నికలు పూర్తి కావడంతో ప్రభుత్వం వెంటనే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో వివిధ రాజకీయ నాయకుల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. నర్సాపూర్ మున్సిపల్‌లో 15వార్డుల్లో మొత్తం ఓటర్లు 17వేల 066 ఉండగా, ఇందులో మహిళలు 8737 కాగా, పురుషులు 8328 ఓటర్లు ఉన్నారు. అయితే ఈ 15వార్డుల్లో రిజర్వేషన్లు ఏవిధంగా ఉంటాయో రాజకీయ నాయకులు ఆలోచనలు చేస్తున్నారు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మాజీ కౌన్సిలర్లు తమ వార్డులకు అదే రిజర్వేషన్లు వస్తే బావుంటుందని అనుకుంటున్నారు. కాగా ప్రస్తుతం అధికార కాంగ్రెస్‌పార్టీ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తూ, తమ సత్తా చాటుకోవాలని ప్రయత్నాలు జరుపుతుంది. బిజెపి గత మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల్లో కౌన్సిలర్‌గా విజయంసాధించి ఆవార్డులో చేసిన అభివృద్ధిని చూపిస్తూ బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే నర్సాపూర్‌లోని అన్ని వార్డులలో గతంలో బిజెపి కౌన్సిలర్లు చేసిన అభివృద్ధి చేస్తామంటూ ప్రచారంచేస్తూ బిజెపి మరోసారి తమసత్తా చూపించడానికి సన్నద్ధమవుతున్నారు. కాగా టిఆర్‌ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే సునీతారెడ్డి అండదండలతో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పట్టణ ప్రజలకు తెలియజేస్తూ, ఆ నాయకులు నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బరిలో నిలిచి తమ సత్తాను చాటేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈమేరకు మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్, బిజెపి, టిఆర్‌ఎస్‌ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. అయితే ఈనెల రెండవవారంలో రిజర్వేషన్లు ఖరారు కానున్నందున నాయకులు ఆదిశగా ఎదురుచూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఈ వార్డుల్లో ఏయే రిజర్వేషన్లు అనుకూలిస్తాయో నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ పదవి ఏపార్టీకి దక్కనుందో వేచి చూడాల్సిందే మరి.

## హరీష్‌రావును కలిసిన బిఆర్‌ఎస్ నేతలు


హరీష్‌రావును సన్మానిస్తున్న బిఆర్‌ఎస్ నేతలు

**నారాయణఖేడ్, జనవరి 7, ప్రభాతవార్త:**
మాజీమంత్రి, సిద్దిపేట నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును, సంగారెడ్డి జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి స్థానిక శాసన సభ్యులు చింత ప్రభాకర్‌ను హైదరాబాదులోని కోకాపేట్ ప్రాంతంలో ఉన్న వారి నివాసంలో మర్యాదపూర్వకంగా జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుపు మచ్చేందర్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా హరీష్‌రావుకు గుజ్జుపు మచ్చేందర్ శుభాకాంక్షలు తెలియజేసి, వారిసేవలను ప్రశంసించారు. ఈ కీలక భేటీ బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిందోల్ సంగారెడ్డి, మొట్లాకుంట నర్సిములు, పార్టీ ఉప అధ్యక్షులు కర్ణం రాజు, మొట్లాకుంట లింగామయ్య, భదర్గమ లింగామయ్య, ఎర్ర నర్సిములు, ఎర్ర శ్రీశైలం, జంగం రుద్రయ్య స్వామి, పాలడుగు పండరి, పుట్టి శివన్న, పుట్టి విట్టల్, చాకలి నర్సిములు పెద్దనోళ్ల మల్లేష్, బేగరి మానేప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి

**-రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి**


చలో సూర్యాపేట గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుచేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి అన్నారు. బుధవారం గజ్వేల్‌పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో చలో సూర్యాపేట తెలంగాణ ఉద్యమకారుల మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల డిమాండ్ల సాధన కోసం ఈనెల 10న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగసభకు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాస్వామిక వాదులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుజెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల ధనలక్ష్మి, ఒరిగాల సుజ్జి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు స్వరూపరాణి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఇంద్ర, లలిత, పుష్ప, సుధాకర్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే లక్ష్యం

**-వ్యక్తిత్వ వికాస నిపుణులు అప్పల ప్రసాద్**


వ్యక్తిత్వవికాస కార్యక్రమంలో ప్రసంగిస్తున్న అప్పల ప్రసాద్

**గుమ్మడిదల, జనవరి 7, ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని వ్యక్తిత్వవికాస నిపుణులు అప్పల ప్రసాద్ తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యక్తిత్వవికాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అప్పల ప్రసాద్ విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతో పాటు మానసికబలం, సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణ, సమయ నిర్వహణకు ప్రాధాన్యం ఎంత అవసరమో వివరించారు. కార్యక్రమంలో 800మంది విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వ్యక్తిత్వవికాసానికి సంబంధించిన పలు అంశాలపై సందేహాలు వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ పోలీసీరెడ్డి, మైత్రి ఫౌండేషన్ ఛైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి

**అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతానియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉంటాయని డిఎస్‌పి ప్రసన్నకుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని బుధవారం మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తే నిండుప్రాణాలకు ముప్పు ఉండదని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, ఎస్‌ఐ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, ఎఎస్‌ఐ గాలయ్య, అధ్యాపకులు నరరసింహారెడ్డి, రవికుమార్, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్‌ప్రభుత్వం అండ

**-నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యంకోసం నిరంతరం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం శ్రీసాయికృష్ణ గార్డెన్స్‌లో నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన 174 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 70లక్షల 13వేల500 విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆవుల రాజిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ రాజుయాదవ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్‌గుప్తా, సర్పంచులు ఉదయ్‌కుమార్, దేవి సింగ్, సురేష్‌నాయక్, పద్మాఅశోక్‌గౌడ్, ఉసిరికపల్లి లక్ష్మీఆంజనేయులుగౌడ్, నాయకులు శంకర్‌నాయక్, కృష్ణగౌడ్, రవీందర్‌యాదవ్, అంతారం అశోక్, పెంటయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**-సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్**

**మర్కుక్, జనవరి 7, ప్రభాతవార్త:**
పార్టీలకతీతంగా గ్రామప్రజల సహకారంతో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకుందామని సర్పంచి పత్తి నర్సింలుయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి పత్తి నర్సింలుయాదవ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవి విజయరమేష్, పాలకవర్గసభ్యులు రమేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్, బక్కల ప్రభు, పత్తి భూలక్ష్మి, పత్తి నరేష్, శంకర్, పరమేష్, వెంకటేష్, ఐలేని, ఆంజనేయులు, పిట్టల రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టిఏ కరుణాకర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ధర్మారం అంగన్‌వాడీ కేంద్రంలో సిబి ఈవెంట్స్

**వెల్దుర్తి, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలంలోని ధర్మారంగ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఈవెంట్స్‌లో భాగంగా బుధవారం సామూహిక సీమంతాలు చేయడం జరిగింది. గ్రామసర్పంచి యాదమ్మ, ఉపసర్పంచి కృష్ణారెడ్డి అంగన్‌వాడీ టీచర్ వేదవతి, ఆయా స్వాతి, గర్భిణీలకు బాలింతలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, గ్రామపెద్దలు తదితరులు హాజరయ్యారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం పల్లె ప్రకృతివనం


ప్రకృతివనంలో మద్యం సీసాలు, చెత్తచెదారం

**మర్కుక్, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామంలో గ్రామస్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతివనం ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. పచ్చని చెట్లు, పూల మొక్కలతో కళకళలాడాల్సిన ఈ ప్రకృతివనం ఇప్పుడు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, మద్యం సీసాలు, ఖాళీ వాటర్ బాటిళ్లతో భయంకర దృశ్యాన్ని తలపిస్తుంది. గ్రామంలో పిల్లలు ఆటపాటలతో గడపడానికి, వృద్ధులు సేదతీరడానికి, ప్రజలు ఉదయం నడకకు ఉపయోగపడాల్సిన ప్రకృతివనం నిర్వహణ లేకపోవడంతో పూర్తిగా నిరుపయోగంగా మారింది. పార్కులో శుభ్రతలేకపోవడంతో దుర్వాసన వస్తుండగా, రాత్రి సమయాల్లో మందుబాబులు మద్యంసేవించి అక్కడే సీసాలు పడవేస్తుండడంతో, గ్రామస్థులు అక్కడికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం లక్షలు ఖర్చుచేసి గ్రామాల్లో పల్లె ప్రకృతివనాలు, పల్లె పార్కులు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి సంరక్షణపై సంబంధిత అధికారులు, గ్రామ పాలకులు శ్రద్ధచూపకపోవడం తీవ్రవిమర్శలకు దారితీస్తుంది. తరచూ పారిశుధ్యం పనులు చేపట్టకపోవడం, మొక్కలను సంరక్షించకపోవడంతో పార్కు చుట్టూ అడవిని తలపించే స్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ప్రకృతివనం పూర్తిగా నాశనమయ్యే ప్రమాదం ఉందని, వెంటనే శుభ్రపరిచే పనులు చేపట్టి, గార్డెన్ నిర్వహణ, భద్రతా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ప్రకృతివనంపై శ్రద్ధ వహిస్తాం...**
**-సర్పంచ్ రామరాజు**

గ్రామంలో ప్రత్యేకాధికారుల పాలనలో ప్రకృతి వనం నిర్వహణ అధ్వాన్నంగా మారిందని, పల్లె ప్రకృతివనంపై ప్రత్యేకశ్రద్ధ వహించి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తానని గ్రామ సర్పంచి రామరాజు తెలిపారు. ముఖ్యంగా నీటి వసతులు లేకపోవడంతోనే మొక్కల సంరక్షణ ఇబ్బందిగా మారిందని, ప్రకృతివనాన్ని బాగు చేయిస్తామని పేర్కొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా నరసింహారెడ్డి


నరసింహారరెడ్డిని సన్మానిస్తున్న సర్పంచులు

**అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా రెడ్డిపల్లి సర్పంచి నరసింహారెడ్డిని బుధవారం సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సుభాష్‌రావుల ఆధ్వర్యంలో సర్పంచి మండల ఫోరంను ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా మద్దూరి సౌమ్యాసురేష్‌గౌడ్(అల్లాదుర్గం సర్పంచి), ప్రధానకార్యదర్శిగా హరికృష్ణ(గడిపెద్దాపూర్), కోశాధికారిగా మాన్యానాయక్(గొల్లకుంటతాండ), ఉపకార్యదర్శిగా పంకిడి రేణుక (కాగితంపల్లి), గౌరవసభ్యులుగా కవితవిఠల్(ముప్పారం), రమ్యభూమిరెడ్డి (మందాపూర్), గోపాల్‌రెడ్డి(రాంపూర్), శ్రీనివాస్‌రెడ్డి(వెంకట్‌రావుపేట), శంకర్‌నాయక్(ఐబితాండ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కుక్కునూరులో రోడ్డు భద్రత మాసోత్సవాలు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజు

**వెల్దుర్తి, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలంలోని కుక్కునూరు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం రోడ్డు భద్రత మాసంలో భాగంగా ఎస్సై రాజు తమ సిబ్బందితో విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్‌నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి, మత్తుపదార్థాల విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడికి సన్మానం


సంధ్యారామకృష్ణరావుకు సన్మానంచేస్తున్న ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు మండల సర్పంచుల ఫోరం కార్యవర్గం, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన బాలయ్యగారి సంధ్యారామకృష్ణారావులను నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు మల్లేశం, గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజన్ ఎన్‌జిఓ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నర్సాపూర్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:**
రెడ్డిపల్లి గ్రామంలో విజన్ ఎన్‌జిఓ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పటల్‌వారితో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసారు. ఈశిబిరంలో గ్రామసర్పంచి పద్మాఅశోక్‌గౌడ్, నాగేష్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్, వార్డ్‌మెంబర్లు శ్రీరాములు, నరేష్, నక్క ప్రభు, అంతటి నవీన్ కుమార్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న 33మంది విద్యార్థులకు హైద్రాబాద్ ధ్రువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సర్పంచి కోర్పోలు రమ్య, ఉపసర్పంచి కృష్ణలు ప్లేట్లు, బ్యాగులు, పెన్నులను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్ తెలిపారు. ఈసందర్భంగా ఎంఈఓ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు వస్తువులు అందించిన ధృవ ఫౌండేషన్ వారికి విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## పశు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-అజ్జమర్రిలో శిబిరం ప్రారంభించిన సర్పంచి యశోదబిక్షపతి**

**చిలిపిచెడ్, జనవరి 7, ప్రభాతవార్త:**
జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశువైద్య, పశుసంవర్ధకశాఖల సహకారంతో నిర్వహించే ఉచిత పశువైద్యశిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం అజ్జమర్రి గ్రామ సర్పంచి యశోదబిక్షపతి తెలిపారు. మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశువైద్య, పశుసంవర్ధకశాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి యశోద బిక్షపతి ప్రారంభించారు, కార్యక్రమంలో ఎల్ఎస్ఎ ఆకుల గట్టయ్య, విఎస్ యాదయ్య, మెదక్ జిల్లా గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, గోపాలమిత్రులు విజయకుమార్, సంగారెడ్డి, సిబ్బంది శంకర్, గ్రామ పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిలిపిచెడ్, జనవరి 7, ప్రభాతవార్త:**
పేద ప్రజలకు ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబాన్ని ఆదుకునేందుకే సిఎంఆర్‌ఎఫ్ పథకాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలోని గుజరితండాకు చెందిన సిఎంఆర్‌ఎఫ్ కింద దరఖాస్తుచేసుకున్న ఇద్దరు లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఆమె హైదరాబాద్ తమ నివాసంలో గుజరి తండా మాజీసర్పంచి రాకేష్‌నాయక్‌తో కలిసి ఆమె అందజేశారు. రామావత్ శిరీషకు రూ.39వేలు, రామావత్ అంజలికి రూ.10వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచి రాకేష్, నరేష్, పన్నలాల్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి భూమిపూజచేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**మెదక్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:**
మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించే మెదక్ జిల్లా మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చంద్రపాల్, మాజీ వైస్ ఛైర్మన్ రాగి అశోక్, జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం : సర్పంచ్



బొడ్మట్‌పల్లి గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ అవినాష్

**టేక్మాల్, జనవరి 7,ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని బొడ్మట్‌పల్లి గ్రామ సర్పంచ్ అవినాష్ అన్నారు. బుధవారం టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లిగ్రామంలో సర్పంచ్ అవినాష్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. రెండేళ్లుగా గ్రామంలో పేరుకు పోయిన సమస్యలను, చేపట్టే అభివృద్ధిపనులపై చర్చించారు. మహిళా భవనానికి స్థల సేకరణ, భారీ వర్షాలు కారణంగా గ్రామంలోకి నీళ్లువచ్చి ఇళ్లల్లోకి చేరి వ్యాపారస్తులు,గ్రామస్థులు తీవ్రంగా నష్టం వాటిల్లిన విషయం తెల్సిందే.ఆ సమస్య పునరావృతం కాకుండా ఉండేందుకు గాను వాగులో పూడిక తీయాలని నిర్ణయించారు. గ్రామం లో నీటి సమస్యపై, వీధి దీపాలు, రైతులు పండిం చిన పంటను నిల్వ చేసుకోవడం కోసం గోడౌన్ నిర్మాణానికి స్థలం, గ్రామ చౌరస్తాలో పబ్లిక్ టాయి లెట్స్ నిర్మాణం, సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ప్లాంట్, కరెంటు పోల్స్, సింగిల్ ఫేస్ మోటర్లు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఉప సర్పంచ్ మాధవి, వార్డు సభ్యులు గోపాల్, భూషణం, శ్రీశైలం, ఖరీం, రవిశంకర్, నర్సింలు, పెంటయ్య, గ్రామ పెద్దలు నాయకులు రాందాస్, ఈశ్వరప్ప, వినోద్, సాయి, వీరప్ప, సంగమేశ్వర్‌రెడ్డి, విఠల్, ధనంజయ, బాలయ్య, ఆయా పార్టీల నాయకులు, అంగన్‌వాడీలు, ఫీల్డ్‌అసిస్టెంట్ పాల్గొన్నారు.


తొగుట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల కార్యవర్గం

**తొగుట, జనవరి 7, ప్రభాతవార్త :** మండలంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాందారి నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి(అమర్), పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఉపసర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్‌ల ఫోరంను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా జంకని అమరేందర్(బండారుపల్లి), ఉపాధ్యక్షుడిగా తోయేట శ్రీనివాస్(గోవర్ధనగిరి), ప్రధానకార్యదర్శిగా ఎం.డి.గౌస్‌పాషా(ఎల్లారెడ్డిపేట), కోశాధికారిగా యాసరేణి మురళి(లింగంపేట), కార్యదర్శిగా నూనె శ్యామల ఆంజనేయులు(జప్తిలింగారెడ్డిపల్లి), గౌరవాధ్యక్షుడిగా బండారి తిరుపతి (తొగుట), సలహాదారులుగా ఎం.డి.గౌసొద్దీన్(లింగాపూర్), బోదాస్ నాగ రాజు(రాంపూర్), బోయిని కవిత బాలరాజు(తుక్కాపూర్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, సర్పంచ్‌లు రాంపురం రమేష్, గొడుగు జయమ్మ నర్సింలు, చిక్కుడు కళావతిస్వామి, పాగల శోభాకొండల్‌రెడ్డి, లాచోళ్ల రవీందర్, నాయకులు బాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, సిద్ది శ్రీనకర్‌రెడ్డి, భారత్‌తేజ, మధు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ


ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో బుధవారం సైబర్ జాగృత దివస్ పురస్కరించు కొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ మోసాలు,సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ వివరించి మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయొద్దన్నారు. బ్యాంక్ వివరాలు, ఓటిపిలు ఎవరికీ చెప్పారాదన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నం బర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం సంక్రాంతి పండుగన పురస్క రించుకుని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవన్,వైస్ ప్రిన్సిపల్ శ్వేత, ఆధ్యాపకులు, త్రీ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి : ప్రిన్సిపల్


కరాటేలో ప్రతిభ కనబరిచి బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు

**కొండపాక, జనవరి 7, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల కేంద్రం లోని వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం కరాటే బుడోఖాన్ ఇంటర్నేషనల్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు, ఆరెంజ్ బెల్ట్, 52 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ సాధించినట్లు ప్రిన్సిపల్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రధానంగా విద్యార్థినిలు క్రరాటే నేర్చుకుంటే ధైర్యంగా ఉండవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సెక్రటరీ నరేష్, కోచ్ నరేందర్, పాఠశాల డైరెక్టర్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అపోలో కళాశాలలో ముగ్గుల పోటీలు


విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ గణేష్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీఅపోలో వొకేషనల్ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క రంగులతో అందమైన ముగ్గులని వేసి వారి ప్రతిభని చాటారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొదటి బహు మతిగా రూ 1000, రెండవ విజేతకి రూ. 500 నగదుతో పాటు పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులుగా వాటర్‌బాటిల్లు అందిచినట్లు ప్రిన్సి పాల్ గణేష్ వేముల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలలో గెలుపు ఓటములు సహజం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు వేముల సమత, అధ్యాపకేతర సిబ్బంది అరుణ పాల్గొన్నారు.

## అర్చక ఉద్యోగ జెఎసి సదస్సును విజయవంతం చేయాలి

**కొమురవెల్లి, జనవరి 7, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక ఉద్యోగ జెఎసి సమావేశాన్ని ఈనెల 8న కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి ఆవరణలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహిం చడం జరుగుతుందని జెఎసి ప్రతినిధులు దిలీప్‌జోషి, కృష్ణమాచారి, శ్రీని వాస్, సోమన్న శివ, వీరశైవ అర్చక సంఘం అధ్యక్షులు గుంటి జగదీశ్వర్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జెఎసి చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక ఉద్యోగ తాత్కాలిక దినసరి ఔట్‌సోర్సింగ్ అర్చక ఉద్యోగులు విధిగా హాజరు కావాలన్నారు. సమావేశంలో దీర్ఘకాలిక అర్చక ఉద్యోగ సమస్యల పరిష్కారంపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి అర్చకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న అర్చకులు


ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సిఐ మురళి

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు
### ట్రాఫిక్ సిఐ మురళి

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ సిఐ మురళి సూచించారు. రోడ్డు సురక్ష అభియాన్, రహదారి భద్రత అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గజ్వేల్ పట్టణంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అలాగే స్థానిక అంబేద్కర్ చౌరస్తా, వివేకానంద సర్కిల్ వద్ద ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వాహనదా రులు, ప్రజలలో మార్పు వచ్చినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలి పారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచు కొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగులు అన్ని రంగాలలో ముందుండాలి
### -జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** పద్మశాలి ఉద్యోగులు అన్ని రంగా లలో ముందుండాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.నాగరాజమ్మ అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఐటిసి భవనంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతమంది ఉద్యోగులు కలిసికట్టుగా ఒక కుటుంబ సభ్యులుగా ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడ్యాల రాంమోహన్, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, గౌరవ అధ్యక్షుడు సిహెచ్.నర్సింలు, ముఖ్య సలహదారు రాంభాస్కర్, కోశాధికారి రచ్చ రమేష్, ఉపాధ్యక్షులు లగిశెట్టి రాజు, కాముని సాయికుమార్, అరుణ్‌కుమార్, పాము సందీప్, సురేష్, జమున రాణి, ప్రియాంక, శ్యామల, అరుణ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ధనూరలో సైబర్ నేరాలపై అవగాహన

**టేక్మాల్, జనవరి 7, ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగా హనతో ఉండాలని ఎస్ఐ అరవిందకుమార్ సూచించారు. బుధవారం ధనూర లో సైబర్‌నేరాలపై పోలీసులు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగా యని, ప్రధానంగా ప్రాంతంలో ఎక్కువగా జరుగుతున్నట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపో తున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.


ధనూరలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న పోలీసులు



## కమిటీని రద్దు చేసే అధికారం ఎవరికీ లేదు
### వీరశైవ లింగబలిజ జిల్లా గౌరవాధ్యక్షుడు ఆకుల భద్రప్ప, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్

**సిద్దిపేట అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త :** కుల సంఘం జిల్లా కమిటీని రద్దుచేసే అధికారం మండల కమిటీలకు ఉండదని నూతన కమిటీని ఎన్ను కునే వరకు పాత కమిటీలో ఉన్న జిల్లా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు కమిటీ బాధ్యతలను కొనసాగిస్తారని వీరశైవ లింగ బలిజ జిల్లా గౌరవాధ్యక్షులు ఆకుల భద్రప్ప, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, పట్టణ గౌరవాధ్యక్షుడు నరకుల శివప్ప తెలిపారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంత మంది జిల్లా కమిటీని రద్దుచేశామని చెప్పుకుంటున్నారని జిల్లా కమిటీ రద్దు చేయలేదని వారు తెలిపారు. నూతన కమిటీ ఏర్పాటుచేసేవరకు పాత కమిటీలో ఉన్న గౌరవ సభ్యులే కొనసాగు తారని ఇది సమిష్టిగా తీసుకున్న నిర్ణయమన్నారు. కొంత మంది వ్యక్తులు విభేదాలు తీసుకరావడానికి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్‌లో నూతన కమిటీని ఎన్నుకొని సంఘం బలోపేతానికి కృషి చేద్దా మన్నారు. సంఘం కాలపరిమితి మాత్రమే ముగిసిందని రద్దు చేయలేద న్నారు. సమావేశంలో మాజీ అధ్యక్షులు శంకరయ్య, యాదగిరి, గౌరయ్య, ఉమాపతి, నాగరాజు, రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి : ఎస్ఐ


రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**జోగిపేట, జనవరి 7, ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు భద్రతా ప్రమా ణాలను పాటించాలని ఎస్ఐ పాండు పేర్కొన్నారు. జాతీయ రహదారి మాసోత్సవం పురస్కరించుకుని బుధవారం సంగుపేటవద్ద వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోగిపేట ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. అంతేకాకుండా వాహనాలు నడిపే సమయంలో ఫోన్లో మాట్లాడటం సరికాదని సూచించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. రాత్రి సమయంలో, వేకువజామున డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రతను ఆయన వివరించారు. ముఖ్యంగా వాహనా లను అతివేగంగా నడపవద్దని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూనే తమజాగ్రతలో వాహనదారులు ఉండాలని పేర్కొన్నారు. అనంతరం వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ విజేత రామకృష్ణకు సన్మానం

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** కరాటే పోటీలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన రామకృష్ణను బుధవారం గజ్వేల్ పట్టణంలోని విశ్వతేజ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొడారి రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణ సాధించిన విజయం మా కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనంత వరం శ్రీనివాస్, అధ్యాపకులు బి.చందు, డి.బాలయ్య, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఏ.జలపతి, సి.సుషీల్, బి.భాస్కర్, పి.మల్లారెడ్డి, జి.భవాని, జి.శ్రావణి, కె.ప్రవీణ్, కరాటే మాస్టర్ దూలం కృష్ణ, రామకృష్ణ తండ్రి రామకోటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణను సన్మానిస్తున్న విశ్వతేజ కళాశాల ప్రిన్సిపాల్ కొడారి రాజు

# బిఆర్ఎస్ పాలనలో వెలుగులు..కాంగ్రెస్ పాలనలో చీకట్లు

**చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పాలనలో మత్స్యకారుల జీవితాల్లో సంక్షేమం, అభివృద్ధి కనిపిస్తే నేటీ కాంగ్రెస్ పాలన లో చీకట్లు తప్ప మరొకటి కనిపించడం లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీని వాస్ అన్నారు. చిన్నకోడూరులో బుధవారం సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లా డారు. మత్స్యకారుల జీవనాధారమైన ఉచిత చేప పిల్లలవిడుదలపై ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తుందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు మత్స్యకారుల జీవితాలలతో చెలగాటం ఆడుతుందన్నారు. మండ లంలోని రంగనాయకసాగర్, అనంతగిరి రిజర్వా యర్లలో ఉచిత చేప పిల్లలను సరైన సమయానికి వదిలి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి బిఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎంతో కృషి చేశారని తెలిపారు. చేప పిల్లలే కాకుండా కార్మికులకు ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీల్లర్ వాహనాలను అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటీవరకు రంగనాయకసాగర్, అనంతగిరి రిజర్వా యర్లలో, చెరువులు, కుంటలలో చేప పిల్లలను వదల్లేదన్నారు. మత్స్యకారులను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్‌కు సమయం వచ్చిన ప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరిం చారు.

సమావేశంలో పార్టీ నాయకులు కాముని ఉమేష్‌చంద్ర, కీసర పాపయ్య, రాజిరెడ్డి, ఇట్టబోయిన బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

## 'ఛలో ఖమ్మం' గోడపత్రిక ఆవిష్కరణ

**అక్కన్నపేట, జనవరి 7, ప్రభాతవార్త :** దేశంలో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించిన వందేళ్ల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ అక్కనపేట మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ముల భాస్కర్ అన్నారు. బుధవారం అక్కన్నపేటలో ఈనెల 18వ తేదీన నిర్వహించబోయే శతజయంతి ఉత్సవాల బహిరంగ సభకు సంబంధించిన ఛలో ఖమ్మం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయం గా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం లో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమం లో రాష్ట్ర తెలంగాణ సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఘనత కేవలం సిపిఐ కె దక్కుతుందని, ఎందరో అమరుల త్యాగ ఫలితమే నేడు పాలకులు, ప్రజలు గుర్తు చేసుకోవాలని వారన్నారు. ఖమ్మంలో జరిగే భాహిరంగ సభకు భారీగా కదలి విజయవంతం చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాం, శ్రీనివాస్, భాస్కర్, రమణారెడ్డి, రాజయ్య, శివ, శివ, చిరంజీవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**మిరుదొడ్డి, జనవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన లబ్ది దారులకు బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కానుగంటి రజిత రూ.12వేలు, కానుగంటి నర్సవ్వ రూ.15వేలు, ఒగ్గు రవళి రూ.14,500, రామోజీ లక్ష్మీ రూ.14,500, మార్గారీ రాణి రూ.14,500, రాందేవ్ శారద రూ.12 వేలు, సాన వెంకటయ్య రూ.12 వేలు, బోయిని కళ్యాణి రూ.37వేలు, పుల్లూరి పోషవ్వ రూ.14500 చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొట్టం భైరయ్య పాల్గొన్నారు.

## సందిరి బాలయ్యకు ఘన నివాళి

**చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సందిరి బాలయ్య వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుడిసె లక్ష్మయ్య, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభు, గంగపుత్ర సంఘం ప్రతినిధులు పంపరి కనకయ్య, గుండు భాస్కర్, ఉప్పలయ్య, కనుగుల లక్ష్మయ్య, కనుగుల శ్రీనివాస్, మల్యాల శ్రీనివాస్, గౌటె లక్ష్మణ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** చిన్నకోడూరు గ్రామ పంచా యతీలో సుదీర్ఘ కాలం అంకితభావంతో సేవలు అందించిన దూది బాపిరెడ్డి మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాపిరెడ్డి మృతి గ్రామానికి తీరని లోట న్నారు. బాపిరెడ్డి సేవలను స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల నగదును అందజేయడం తో సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్నారెడ్డి, వార్డు సభ్యులు తడకమ్మడ్ల శ్రీకాంత్,బిఆర్ఎస్ నాయకులు కోలను రఘు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలో ప్రవే శాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట అర్బన్ మండలం మిట్ట పల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోష్ణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ కులాలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 21వ తేదీలోగా అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత మీసేవ కేంద్రా లలో వంద రూపాయాలు చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపిక చేసుకున్న పాఠశాలలో ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

**కొండపాక, జనవరి 7, ప్రభాతవార్త :**పేదలను అర్థకంగా ఆదుకొవడానికి సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని వార్డు సభ్యులు కొమ్ము వెంకటరమణ అన్నారు. బుధవారం ఆయన అరుట్ల రాజయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ॥ 18 వేల చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ అసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్నవారిని ఆదుకోవడానికి సిఎంఆర్ఎఫ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అరుట్ల కనకరాజు, నాయకులు మునిగడప మురళి, జలిగామ రాజు, అరుట్ల శేఖర్, అరుట్ల పవన్, జలి గామ నర్సింలు, కిషన్, వేముల నర్సింలు తదితరులు పాలొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, జనవరి 7, ప్రభాతవార్త :** దుద్దెడ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త జహంగీర్ కూతురు రెండు రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటిసి భర్త అనంతుల ప్రశాంత్ పార్టీ కార్యకర్తల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ॥ 5 వేలను అందిం చారు. కార్యక్రమంలో పార్టీ దుద్దెడ గ్రామ అధ్యక్షుడు చిలుముల రాం మోహన్, దోమాల ఎల్లం, మాజీ ఎంపిటీసి గురజాడ బాలాజీ, వార్డు సభ్యులు గుండెల్లి అంజనేయులు, పబ్బోజు భాస్కర్, కాట రమేష్, అరె పల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామానికి చెందిన నాగిబాబు ట్రాక్టర్ ఢీకొని ఇటీవల మృతి చెందాడు. దీంతో బుధవారం బాధిత కుటుంబీకులను బిజెపి మండల ఉపాధ్యక్షులు మడిపల్లి బాపయ్య పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబీకులకు 50 కిలలో బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజీవ్, మాజీ సర్పంచ్ మెట్ల శంకర్, పరశురాములు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గులు, పతంగి పోటీలు

**కొమురవెల్లి, జనవరి 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంసాగర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం విద్యార్థులకు ముగ్గులు, పతంగి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా రంగురంగుల, సృజనాత్మక ముగ్గులతో పాఠశాల ప్రాంగణాన్ని ఆకట్టుకునేలా వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అక్కనపల్లి రాజ్యలక్ష్మీ ముగ్గులు వేసిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, హెచ్‌ఎం కొంక నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన హెడ్‌కానిస్టేబుల్

**గజ్వేల్ టౌన్, జనవరి 7 (ప్రభాతవార్త):** పట్టణంలో బుధవారం జరిగిన మార్కెట్‌లో నాగమణి ఫోన్ పోగొట్టుకుంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ సాంబశివరావు కిందపడిపోయిన ఫోన్‌ను గమ నించి అందులో ఉన్న నెంబర్‌కు ఫోన్‌చేయగా సదరు మహిళ ఫోన్ తన దేనని రావడంతో విచారణ చేసి ఫోన్‌ను మహిళకు అప్పగించారు.


మహిళకు ఫోన్ అందజేస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు

## మాణిక్‌ప్రభు మందిరం క్యాలెండర్ ఆవిష్కరణ



మాణిక్ ప్రభు మందిరంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 6, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని 11వ వార్డులోని ప్రభుమందిరంలో వైద్యం పవన్ ఆధ్వర్యంలో 11వ వార్డు ప్రజలచేత క్యాలెండర్ ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు చిదానందం, చంద్రశేఖర్, మనోహర్, సుధాకర్, విశ్వేశ్వర్, సత్యనారాయణ, మల్లికార్జున్, ధీరజ్, సాయి, తిళ్ళు, విజయ్, ఆకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతులు పాటిద్దాం-దిగుబడులు సాధించుకుందాం

**-రైతులతో మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ**

**న్యాల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త:**
యాసంగిలో రైతులు సాగుచేసుకుంటున్న పంటలసాగుపై పద్ధతులు పాటిస్తూ పంటను సాగుచేసుకుంటే అధిక దిగుబడులు అందుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రైతువేదికలో న్యాల్‌కల్, ముంగి గ్రామ రైతులకు పంటలసాగుకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులతోకలిసి శనగపంటను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీరణ అధికారులు ఈనా రాథోడ్, స్వప్న, ముంగి శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, రైతులు విఠల్‌రెడ్డి, శ్రీశైలం, మున్నూర్ రమేష్, హోతి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల ముందు పరారయిన పేదరికం

**-కట్టెలమ్ముకునే కుటుంబం నుంచి శాస్త్రవేత్త**

**సిర్గాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
తన పట్టుదల ముందు పేదరికం పరారయింది. వంట కట్టెలు అమ్ముకుని జీవించే కుటుంబ నుంచి తను డాక్టర్‌గా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచాడు. ఇందుకుసంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రమైన సిర్గాపూర్ తండాకు చెందిన దేవాసోత్ హట్యానాయక్, ధనిబాయిల 6గురు సంతానంలో వెంకట్‌నాయక్ మొదటి సంతానం. తల్లి ధనిబాయి కట్టెలు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చింది. ఇంట్లో పేదరికాన్ని గుర్తించిన వెంకట్‌నాయక్ పట్టుదలతో విద్యను అందుకుని ఉన్నతంగా ఎదగాలన్న కసితో పిహెచ్‌డి పూర్తిచేసి డాక్టరేట్ పట్టాను తన అమ్ములపొదిలో చేర్చుకున్నాడు. ఒక వినూత్న ఆవిష్కరణతో అంతర్జాతీయ గుర్తింపు(పేటెంట్) అందుకున్నారు. ధనిబాయి పెద్ద కుమారుడు వెంకట్‌నాయక్ పిహెచ్‌డి అందుకోవడంతోపాటు ముగ్గురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు సైతం ఉన్నతవిద్యను అందుకుని ఉన్నతంగా స్థిరపడేలా తోడుగా నిలిచాడు. హైద్రాబాద్‌లోని ఓ స్టార్టప్ కంపెనీని నిర్వహిస్తూ తన కుమారుడు ఎయిర్‌లైన్‌లో ఉద్యోగం దక్కించుకునే తనవంతు కృషి చేయడంతో సఫలీకృతులయ్యారు. పర్యావరణాన్ని కాలుష్యం నుంచి రక్షించే లక్ష్యంతో వ్యర్థాలను వేరుచేసే గార్బేజ్ కలెక్షన్ బిన్ ఆన్ వీల్స్ పరికరాన్ని రూపొందించి వినూత్నసాంకేతికతకు భారతప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కులు లభించాయి. పేదరికం కుటుంబంతోపాటు మారుమూల ప్రాంతం నుంచి వచ్చి అందరికీ ఆదర్శంగా ఉన్న వెంకట్‌నాయక్ ఔరా అనిపించుకుంటున్నారు.

## తొలిమెట్టు సామర్థ్యాలను సాధించుకోవాలి

**-మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్**



విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

**సిర్గాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
తొలిమెట్టు సామర్థ్యాలను ప్రతి ఒక్కరు సాధించాలని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సూచించారు. మూడవ తరగతి పిల్లలకు త్వరలో నిర్వహించనున్న ఫండమెంటల్ లిటరసీ సర్వేలో మెరుగైన ఫలితాలు రావడానికి పిల్లలందరూ కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం, గణిత ప్రక్రియలను స్వంతంగా చేసే విధంగా తయరు చేయాలని పోచాపూర్‌లోని ఎంపి యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు సుందరమ్మ, శివకుమార్, రంగాచారి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూరగాయల నారు పంపిణీ

**న్యాల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం వారి సౌజన్యంతో బిఎఎఫ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రైతులకు బుధవారం వంకాయ, చిక్కుడు మిరపనారును అందచేసి సాగుతీరుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, మెటల్‌కుంట గ్రామ మాజీసర్పంచ్ గుడ్డంగారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచితంగా కూరగాయలనారును అందచేసిన మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారం, బిఎఎఫ్ స్వచ్ఛందసంస్థ బాధ్యులకు తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాణిక్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని బాలికల ఉన్నతపాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థినులకు బుధవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంటల సాగుకు సాగునీరు విడుదల



సాగునీటిని విడుదల చేస్తున్న సర్పంచి శ్రీనివాస్‌రావు

**సిర్గాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని సాకిచెరువు నీటిని పంటలసాగుకు బుధవారం గ్రామసర్పంచి శ్రీనివాస్‌రావు పూజాకార్యక్రమాలు నిర్వహించి విడుదలచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్, ఆర్ఐ జాన్సన్, ఇరిగేషన్ వర్క్స్ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి, నాయకులు నవీన్, ప్రశాంత్ పటేల్, ఉపసర్పంచ్ బిక్షపతియాదవ్, కృష్ణ, ఎస్సీసెల్ జమీల్, ఆశిక్, వార్డుసభ్యులు రాజాగౌడ్, లింగం, నర్సింలు, నాందేవ్, మచ్చేందర్, సుభాష్‌పాటిల్, అబ్దుల్ హుస్సేన్, ప్రేమ్‌కృష్ణగౌడ్, బాబు, మల్లన్నపటేల్, ప్రవీణ్‌గౌడ్, నరసయ్య, ప్రణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నా ఎదుగుదలను చూసి ఓర్వలేకనే..?

**-జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడ్**



విలేకర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు

**కౌడిపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచి భర్తను మభ్యపెట్టి, బలవంతంగా టిఆర్ఎస్ పార్టీ తరపున మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుగా పట్లోల శ్రీనివాస్ ఎంపికకు మద్దతు ప్రకటించినట్లు తెలుపుతూ అవాస్తవాలను ప్రజల్లోకి ప్రచారం చేయడం టిఆర్ఎస్‌పార్టీ వారికే చెల్లుతుందని జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడ్ ఎద్దేవా చేశారు. బుధవారం కౌడిపల్లి శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్‌పార్టీ సర్పంచులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరమ్‌అధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడ్ మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ శుక్రవారం ఇదే ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్‌పార్టీ మద్దతు సర్పంచులతోపాటు బిఆర్ఎస్, బిజెపి మద్దతు సర్పంచులందరి ఆమోదంతో తీర్మాన పత్రాలపై సర్పంచుల సంతకాలతో సంపూర్ణ మద్దతుతో తనను మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది విదితమే. కాగా, తమ పార్టీలో పెద్ద పదవులను అనుభవిస్తూనే దొంగచాటుగా జాజితాండ పంచాయతీ సర్పంచి శోభహరిసింగ్‌కు బదులుగా ఆమె భర్త కాట్రోత్ హరిసింగ్‌ను టిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయానికి తీసుకెళ్లి టిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన 12మంది సర్పంచులు, స్వతంత్ర సర్పంచులను భయభ్రాంతులకు గురిచేసి మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుగా భుజిరంపేట సర్పంచి పట్లోల శ్రీనివాస్‌ను ఎంపిక చేయడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. జాజితాండ సర్పంచి శోభ మంగళవారం ఆమె తల్లిగారింటికి వెళ్లినట్లు, తాను ఎలాంటి పత్రాలపై సంతకాలు చేయలేదని, ఇప్పటికీ తాను చంద్రం కృష్ణాగౌడ్‌కే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు, టిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉద్దేశపూర్వకంగా టిఆర్ఎస్‌కు తొత్తుగా పనిచేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహంచేసే నాయకులకు క్రమశిక్షణచర్యలో భాగంగా తగుచర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఈయనతోపాటు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు, కొత్తచెరువుతాండ సర్పంచి మూడ్ ధన్‌సింగ్, కౌడిపల్లిగ్రామ ఉపసర్పంచి శ్వేతామల్లికార్జున్‌గౌడ్, తిమ్మాపూర్ పోచయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు కౌడ శ్రీనివాస్‌గుప్తా, ఓబలాషి రమేష్‌గౌడ్, బచ్చలి నాగరాజు, రాగుల భూమయ్య పటేల్, మంగలి ఆశోక్, చంద్రం కిషోర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలకు సొంతభవనం మంజూరు చేయండి

**-ఎబివిపి నాయకులు రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్**



ఎమ్మెల్యే రోహిత్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎబివిపి నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 7, ప్రభాతవార్త:**
రామాయంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం మంజూరుచేయాలని అఖిలభారతీయ విద్యార్థిపరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు విద్యను కొనసాగించలేకపోతున్నారని అన్నారు. అటెండర్లు లేక అటెండర్లు చేయాల్సిన పని కూడా కళాశాలలో ఉన్నటువంటి లెక్చరర్స్, విద్యార్థులు చేసుకోవాల్సిన పరిస్థితి డిగ్రీ కళాశాలలో ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అర్జున్, సతీష్, దినేష్, సన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**-ఎస్టియు మెదక్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్**




కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజగోపాల్

**పెద్దశంకరంపేట, జనవరి 7, ప్రభాతవార్త:**
ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టియు మెదక్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ఎస్టియు పెద్దశంకరంపేటమండల కార్యవర్గసమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని ఈసందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి.శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అదనపుకార్యదర్శి అశోక్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సిద్ధిరాములు, మండల అధ్యక్షులు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆర్థిక కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిజెపి నేత దత్తాత్రేయ

**పుల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పుల్‌కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌నేత 1వ వార్డు సభ్యులు మన్నె రాములు కుమార్తె లక్ష్మి(20)కి రక్తం అవసరంకావడంతో ముద్దాయిపేట గ్రామానికి చెందిన మండల బిజెపి నాయకులు పెద్దగొల్ల దత్తాత్రేయకు ఫోన్ ద్వారా విషయం తెలుపడంతో హుటాహుటిన జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ఆసుపత్రికి చేరుకుని రక్తాన్ని దానంచేశారు. ఇప్పటివరకు దత్తాత్రేయ 23సార్లు రక్తదానం చేసారు.

## పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన జిల్లా ఎస్పీ



పోలీస్ సిబ్బంది కిట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**పెద్దశంకరంపేట, జనవరి 7, ప్రభాతవార్త:**
పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్‌ను బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది కిట్లను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల పోలీసులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై పోలీసులను ప్రశంసించారు. కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి ఎఎస్ఐలు చంద్రమోహన్, సంగమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతానియమాలు పాటించాలి

**-మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

**పెద్దశంకరంపేట, జనవరి 7, ప్రభాతవార్త:**
ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతానియమాలను పాటించాలని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతానియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సీటు బెల్టు, హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతానియమాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి, ఎఎంవిఐ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్‌రెడ్డి జాతీయ రోడ్డురవాణాసంస్థ అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**నర్సాపూర్,, జనవరి 7. ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్, కళాశాలలో 6వతరగతి నుండి 10వతరగతి వరకు హిందీ సబ్జెక్టు బోధించుటకు అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ స్వాతి ప్రకటనలో తెలిపారు. ఇందులోచేరదలిచిన అభ్యర్థులు బిఈడి లేదా హెచ్‌పిటి అర్హత కలిగి ఉండాలని బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. అంతేగాక డెమో ద్వారా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9963699095 సంప్రతించవలసి ఉంటుందని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు.

# వ్యక్తిగత భద్రతతో సురక్షిత ప్రయాణం

**-ఎన్‌హెచ్‌ఐ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి**




రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌హెచ్‌ఐ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి

**చౌటకూరు, జనవరి 7, ప్రభాతవార్త:**
వ్యక్తిగత భద్రతతో ప్రయాణాలు సాగిస్తే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఐ) ప్రాజెక్టు డైరెక్టర్ వై.మాధవి అన్నారు. 37వ జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని తాడ్దానిపల్లి టోల్ ప్లాజా వద్ద మంగళారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ మానవ తప్పిదాల మూలంగానే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తుచేశారు. నాడు రోడ్లు చిన్నవిగా ఉండేవని, నేడు నాలుగు, ఎనిమిది లైన్లుగా మారినా, రోడ్డుప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను, కారు చోదకులు సీటు బెల్టును విధిగా ధరించి వాహనాలను నడపాలన్నారు. సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161వ జాతీయ రహదారిపై కంది-రాంసానిపల్లి వరకు పలు గ్రామాలవద్ద అండరపాస్ లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తమదృష్టికి వచ్చిందని, శివంపేట, సిరూర్ చౌరస్తా, సుల్తాన్‌పూర్ గ్రామాల కూడళ్ల వద్ద అండర్‌పాస్ నిర్మించాలంటూ ప్రజల నుంచి డిమాండ్ ఉందన్నారు. సుల్తాన్‌పూర్‌లో రహదారి విస్తరణకు ప్రార్థనామందిరం అడ్డంకిగా ఉందని, సమస్యలు తలెత్తకుండా ఫ్లైఓవర్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. సింగూరు చౌరస్తా టోల్ ప్లాజాకు అత్యంత సమీపంలో టోల్ ప్లాజాకు దగ్గరగా అండర్‌పాస్ నిర్మించేందుకు ఎన్‌హెచ్ఏఐ నిబంధనలు అంగీకరించవని, అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. జోగిపేట సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమలు, పెట్రోలు పంపులు తదితర వాహనాలు నేరుగా హైవేపైకి ఎక్కడానికి వీలులేదని, సంబంధిత యాజమాన్యాలు ముందుగా సర్వీసు రోడ్లను ఏర్పాటుచేసుకుని జాతీయ రహదారిపైకి నెమ్మదిగా చేరుకోవాల్సి ఉంటుందన్నారు. శివంపేట సమీపంలోని పెట్రోలు పంపు, బీరు పరిశ్రమకు సర్వీసు రోడ్లను ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు అందచేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎఐ కన్సల్టెంట్ గౌస్ పాషా, సెక్యూర్ ప్రాజెక్టు మేనేజర్ సుజీత్‌చౌదరి, రూట్ అధికారి సోహైల్ ఆహ్మద్‌లు పాల్గొన్నారు.

## బలవంతంగా మాతో మాట్లాడించారు

**-విలేకరులతో విద్యార్థులు**



విలేకరులతో మాట్లాడుతున్న విద్యార్థి తల్లిదండ్రులు

**సిర్గాపూర్, జనవరి 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ తమకు విద్యాబోధన బాగా చేస్తున్నారని, తమపై దురుసుగా ప్రవర్తించడం (కొట్టడం, తిట్టడం) లేదని, ఓ మహిళా ఉపాధ్యాయురాలు తమతో బలవంతంగా ఉపాధ్యాయులు లక్ష్మణ్ గురించి తప్పుగా మాట్లాడించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. బుధవారం విద్యార్థులు మీడియాతో మాట్లాడుతూ ఓ న్యూస్ ఛానల్ విలేకరులు పాఠశాల మహిళా ఉపాధ్యాయిని మాచేత బలవంతంగా తప్పుడు ఆరోపణలు చేయించినట్లు ఆందోళన వ్యక్తంచేశారు. మహిళా ఉపాధ్యాయురాలికి, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌కి పాత గొడవలు ఉండటంతో తమను వాడుకుని ఉపాధ్యాయిని ఒక న్యూస్‌ఛానెల్ ద్వారా తప్పుడు ఆరోపణలు చేయించినట్లు పేర్కొన్నారు.

## గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికలు

**జిన్నారం, జనవరి 7, ప్రభాతవార్త:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గులాబీజెండా ఎగరవేస్తామని మాదారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ స్పష్టంచేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి కాలయాపన చేస్తుందని రెండు సంవత్సరాలుగడిచినా, కాంగ్రెస్‌పాలన శూన్యం అని, కాంగ్రెస్ పాలనను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నేడు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పాలనని కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గడ్డపోతారం మున్సిపల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## జెఎన్‌టియుహెచ్‌లో సెమినార్



జెఎన్టీయుహెచ్ సెమినార్‌లో మాట్లాడుతున్న ఎస్ విశ్వనాథరాజు

**చౌటకూరు, జనవరి 7, ప్రభాతవార్త:**
ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయుహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇండియా ఎట్ 2047-నూతన యుగ సాంకేతికతలు భారతదేశాన్ని ఎలా రూపుదిద్దుతున్నాయి, ఇంజనీరింగ్ విద్యార్థులకు అవకాశాలు ఎలా సృష్టిస్తున్నాయి అనే అంశంపై బుధవారం సెమినార్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ కార్యాలయం, జెఎన్టీయుహెచ్‌నయుసిఈఎస్ ఆధ్వర్యంలో నామ్‌టెక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఐఐటి గాంధీనగర్, గుజరాత్‌వారి సహకారంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ అమత్ పటేల్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శక్తి నిల్వపై విస్తృత శోధన

**-వెల్లడించిన ఎఆర్ సిఐ శాస్త్రవేత్త డాక్టర్ బులుసు శారద**



ప్రసంగిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ బులుసు శారద దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 7, ప్రభాతవార్త:**
శక్తినిల్వ పదార్థాలు, పరికరాలపై అధునాతన పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఇది క్రమంగా బ్యాటరీలు, సూపర్ కెపాసిటర్ల ఆవిష్కరణలకు దారితీస్తాయని భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగంలోని స్వయం ప్రతిపత్తి కలిగిన పౌడర్ మెటలర్జీ నూతన పదార్థాల కోసం అంతర్జాతీయ అధునాతన పరిశోధనా కేంద్రం (ఎఆర్ సిఐ) శాస్త్రవేత్త డాక్టర్ బులుసు వి.శారద తెలియజేశారు. అధునాతన పదార్థాలు, బ్యాటరీల కేంద్రం (సిఎంబి) విభాగాధిపతి అయిన ఆమె గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో బ్యాటరీలపై అధునాతన పరిశోధనలు, ఆవిష్కరణలు అనే అంశంపై బుధవారం ఆతిథ్య ఉపన్యాసంచేశారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వంతో కలిసి గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బివిఆర్ టాటా గౌరవ అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిఎం.స్వరూప్‌రాజు సమన్వయంచేశారు. పలువురు భౌతిక, రసాయన, గణితశాస్త్ర అధ్యాపకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**-అజ్జమర్రిలో పర్యటించిన ఎడి రమణరెడ్డి**



విద్యుత్ సమస్యలను పరిశీలిస్తున్న ఎడి రమణరెడ్డి

**చిలిపిచెడ్, జనవరి 7, ప్రభాతవార్త:**
గ్రామాలలో విద్యుత్‌సమస్యల పరిష్కారం కోసం విద్యుత్‌శాఖ ప్రజాబాట కార్యక్రమం చేపట్టిందని ఎడి రమణరెడ్డి తెలిపారు. మంగళవారం చిలిపిచెడ్ మండలంలోని అజ్జమర్రి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధానవీధుల గుండా పర్యటిస్తూ, విద్యుత్ సమస్యలను ఎడి రమణరెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో సింగిల్ ఫేస్ 25 వి రెండు ట్రాన్స్ఫార్మర్లు, 15 విద్యుత్ స్తంభాలు వీటితోపాటు విద్యుత్ సమస్యలు వంటివి అతిత్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ప్రధానంగా గ్రామానికి ఇరువైపులా ఉన్న 11కెవి అతిత్వరలోనే ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఇందుకు గ్రామప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచి యశోదబిక్షపతి, ఎఈ రాకేష్, ఉపసర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీసర్పంచి పరశురాంరెడ్డి, సబ్ ఇంజనీర్ సల్మాన్ ఖాన్, లైన్‌మెన్ గణేష్, గ్రామప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## మోహన్‌సాగర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కల్హేర్, జనవరి 7, ప్రభాతవార్త:**
అనారోగ్యంతో నారాయణఖేడ్‌లోని ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఉప్పరి మోహన్‌సాగర్‌ను బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆసుపత్రికిచేరుకుని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీసర్పంచ్ గోపాల్‌రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు అశోక్‌రెడ్డి, ప్రశాంత్‌సాగర్, బ్రహ్మం, మానిక్ ప్రభులు పాల్గొని, మోహన్ ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.